

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
శుక్రవారం అక్టోబర్ 27, 2023 www.navatelangana.com



కమీషన్ల కక్కుర్తి వల్లే నాణ్యత లోపంతో కాళేశ్వరం

- సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ
- చాడ, మంచిర్యాల నాయకులతో కలిసి ప్రాజెక్టు సందర్శన

8లో...



సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలి

- ఐటీడీఏ పీఓ చాహత్ బాజ్‌పాయ్
- కుమురం భీం వర్ధంతి ఏర్పాట్లపై సమీక్ష

6లో...

- ఢిల్లీలో దాదాపు ఖరారైన కాంగ్రెస్ రెండో జాబితా
- ఏ క్షణంలోనైనా విడుదల చేయనున్న అధిష్టానం
- ఆదిలాబాద్ నుంచి కంది శ్రీనివాస్‌రెడ్డి వైపే మొగ్గు
- చెన్నూర్‌పై కొనసాగుతున్న తర్జనభర్జన

టికెట్‌పై హైటెన్షన్..!

ఆశావహుల్లో ఉత్కంఠ రేపుతున్న పరిణామాలు

కాంగ్రెస్ టికెట్ల అంశం తీవ్ర ఉత్కంఠకు దారితీస్తోంది. ఆ పార్టీ రెండో జాబితా దాదాపు ఖరారైనట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కానీ అధికారికంగా జాబితా విడుదల కాకపోవడంతో ఆశావహుల్లో తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. తొలి జాబితాలో మూడు నియోజక వర్గాలకు ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్.. మిగిలిన ఏడు నియోజకవర్గాలకు చెందిన అభ్యర్థులను ప్రకటించడంలో జాప్యం చేస్తోంది. ఢిల్లీలో ఆ పార్టీ కేంద్ర ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ సమావేశంలో అభ్యర్థుల పేర్లను దాదాపు ఖరారు చేసినట్లు తెలిసింది. ఏడింటిలో ప్రస్తుతం ఎన్నింటికి అభ్యర్థులను ప్రకటిస్తారనేది అంతుచిక్కడం లేదు. ముఖ్యంగా సీపీఐకి కేటాయించాలని భావించిన చెన్నూరు సీటును కాంగ్రెస్‌కే వదిలేయాలని ఆ పార్టీ ఆశావహులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. మిగితా ఆరు నియోజకవర్గాల్లో సామాజిక సమీకరణాలు..అభ్యర్థుల బలాబలాలను పరిగణనలోకి తీసుకొని ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. కాగా జాబితాలో పేర్లు కలిగిన వారికి ఇప్పటికే అనధికారికంగా సమాచారం అందిందని తెలుస్తోంది.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

కాంగ్రెస్ టికెట్ల కేటాయింపు వ్యవహారం తారాస్థాయికి చేరింది. వారం రోజుల క్రితమే తొలి జాబితాను విడుదల చేసిన ఆ పార్టీ అధిష్టానం రెండో జాబితాను ప్రకటించడంలో ఆచితూచి వ్యవహరిస్తోంది. ఢిల్లీలో సమావేశమైన ఆ పార్టీ కేంద్ర ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ రెండో జాబితాను సిద్ధం చేసినట్లు తెలిసింది. ఇందులో పేర్లు ఉన్నాయో అధికారికంగా సమాచారం తెలియకపోవడంతో ఆశావహులతో పాటు సామాన్యుల్లోనూ తీవ్ర ఉత్కంఠను రేపుతోంది. అధికార బీఆర్ఆఎస్ ఇప్పటికే పది స్థానాలకు అభ్యర్థులను ప్రకటించగా.. ఇటీవల బీజేపీ సైతం ఏడు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. కానీ కాంగ్రెస్ మాత్రం కేవలం మూడు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించి మిగితా ఏడింటిని పెండింగ్‌లో పెట్టడంతో టికెట్ ఆశిస్తున్న వారు ఆందోళనకు గురవుతున్నారు. కాంగ్రెస్‌తో పాటు మిగితా పార్టీలు సైతం రెండో జాబితాలో ప్రకటించే అభ్యర్థులెవరనేది ఆతృత నెలకొంది. ఇదిగో..అదిగో ప్రచారం జరుగుతుండటంతో క్షణక్షణం ఉత్కంఠకు దారితీస్తోంది. తాజాగా జాబితా పూర్తికావడంతో గురువారం రాత్రి లేదంటే శుక్రవారం ఉదయం ప్రకటించే అవకాశం ఉందని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే టికెట్ కోసం ఢిల్లీలో మకాం వేసిన ఆశావహులందరిని తిరిగి సొంత ప్రాంతాలకు వెళ్లిపోవాలని అధిష్టానం పెద్దలు సూచించినట్లు తెలిసింది. దీంతో ఒక్కొక్కరు ఇంటిబాట పట్టినట్లు సమాచారం.

జాబితాలో ఎవరికి చోటు..?

కాంగ్రెస్ తయారుచేసిన రెండో జాబితాలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి ఎవరికి చోటు లభించిందా అనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఒక్కో నియోజకవర్గం నుంచి ఇద్దరి నుంచి ముగ్గురు బలమైన అభ్యర్థులు టికెట్ కోసం పోటీపడిన తరుణంలో ఇందులో ఎవరిని టికెట్ వరించిందా అనే దానిపై మిగతా..2లో...



రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

రైతుబంధు డబ్బులు నిలిపివేయాలని ఈసీకి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఫిర్యాదు చేయడాన్ని నిరసిస్తూ గురువారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. మండలంలోని భీంసరి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి రైతులు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. రైతులను ఆదుకోవడానికి సీఎం కేసీఆర్ పథకాలను అమలు చేస్తుంటే వాటిని అపేయాలని కాంగ్రెస్ నాయకులు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం రైతుల పట్ల వారికి చిత్తశుద్ధిని తెలియజేస్తోందని ఎంపీపీ గండ్రత్ రమేష్ అన్నారు. గ్రామాలకు వచ్చే కాంగ్రెస్ నాయకులకు ఈ విషయమై నిలదీయడంతో పాటు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జంగు పటేల్, బీఆర్ఎస్ నాయకులు కుమ్ర రాజు, సెవ్వ జగదీష్ యాదవ్, గంగయ్య యాదవ్ పాల్గొన్నారు.

బేల : బీఆర్ఎస్ రైతుల సంక్షేమం కోసం పాటుపడితే కాంగ్రెస్ రైతులకు సంక్షేమ పథకాలు అందకుండా చేస్తోందని మండల నాయకులు ఆరోపించారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా గురువారం మండల కేంద్రంలోని మిగతా..2లో...





ముధోల్‌లో స్వల్ప ఉద్రిక్తత

- ఏఎస్పీ హామీతో ఆందోళన విరమణ
- పోలీసుల అదుపులో నిందితులు?

నవతెలంగాణ-ముధోల్

మండల కేంద్రంలో గురువారం స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఓ ప్రార్థన మందిరంలో బుధవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు పసుపు రంగు వేయడంతో స్థానికంగా ఆందోళనకు దారితీసింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...ముధోల్‌లోని కోట్‌గల్లీ ఏరియాలోని ఓ ప్రార్థన మందిరంలో బుధవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పసుపు రంగు వేశారు. దీంతో గురువారం ఉదయం గమనించిన స్థానికులు ఈ విషయాన్ని వెంటనే ముధోల్ పోలీసులకు సమాచారం అందించారు. సీఐ వినోద్‌రెడ్డి, ఎస్ఐ సాయికిరణ్ తమ సిబ్బందితో వెళ్లి పరిశీలించారు. అయితే ప్రార్థన మందిరంలో గుర్తుతెలియని వ్యక్తులు పసుపు రంగు వేయటంపై ఓ వర్గం వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ మనోభావాలను దెబ్బతీసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, నిందితులను గుర్తించి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సముదాయించినా వారు వినిపించుకోలేదు. బస్టాండ్ చౌరస్తా వద్దకు భారీ సంఖ్యలో ఆందోళనకారులు చేరుకొని రాస్తారోకోకు దిగారు. రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. నిందితులను వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో స్థానిక పోలీసులు భైంసా ఏఎస్పీకి సమాచారం అందించారు. ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్ వెంటనే ముధోల్‌కు చేరుకోని ఆందోళనకారులు, స్థానిక నాయకులు, మత పెద్దలతో మిగతా..2లో...

రాయల్ ఎన్‌ఫీల్డ్ విజేత సతీష్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్‌లో ఏర్పాటు చేసిన వాణిజ్య గణేష్ మండలి శారద దేవి వద్ద నిర్వహించిన రాయల్ ఎన్‌ఫీల్డ్ లక్కీ డ్రా బుధవారం రాత్రి నిర్వహించారు. మందమర్రికి చెందిన సతీష్(టోకెన్ నెంబర్ 415) విజేతగా నిలిచారు. ద్వితీయ బహుమతిగా ఎల్ఈడి టీవీని మండలంలోని ఆర్ఆర్ కాలనీకి చెందిన రాజేశ్వరి సొంతం చేసుకోగా, తృతీయ బహుమతి ఫ్రిజ్ లెండిగూడకు చెందిన స్నేహ సొంతం చేసుకుంది. నిర్వాహకులు పకడ్బందీ ఏర్పాట్లు చేసి లక్కీడ్రా మొత్తాన్ని వీడియో ద్వారా టోకెన్ రాసిన ప్రతి ఒక్కరు చూసే విధంగా లైవ్ లింకు పంపించారు. గంటపాటు ఉత్కంఠ భరితంగా సాగిన లక్కీడ్రాలో సతీశ్ విజేతగా నిలిచాడు. నిర్వాహకులు బైక్‌ను విజేతకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ అధ్యక్షుడు తాటిపల్లి సతీష్, కార్యదర్శి బాలు మాలిక్, కోశాధికారి గిరీష్, గంధం మురళి పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

టికెట్‌పై హైటెన్షన్..!

అందరిలో ఉత్కంఠ రేపుతోంది. ఆదిలాబాద్ నియోజకవర్గంలో ఇటీవల బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎన్ఆర్ఐ కంది శ్రీనివాస్‌రెడ్డికి టికెట్ కన్ఫామ్ అయినట్లు విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. బోథ్‌లో డా.వన్నెల అశోక్, ఆడె గజేందర్, నరేష్‌జాదవ్‌తో పాటు ఇక్కడి సిట్టింగ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు కూడా కాంగ్రెస్ టికెట్ ఆశిస్తుండటంతో వీరిలో ఒకరికి టికెట్ వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోపక్క ఉమ్మడి జిల్లాకు చెందిన ఓ కీలక నేత కూడా టికెట్ ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో బోథ్ టికెట్‌పై సస్పెన్ష కొనసాగుతోంది. ముధోల్‌లో డా.కొర్మెవార్ కిరణ్‌కుమార్ టికెట్ ఆశించినా ఇటీవల మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్‌కు కాంగ్రెస్‌లో చేరడంతో వీరి ఇద్దరిలో ఒకరికి టికెట్ రానుందని ప్రచారం జరుగుతోంది. ఆసిఫాబాద్‌లో మాజీ రవాణా అధికారి శ్యాంనాయక్, డా.గణేష్‌రాథోడ్, మర్సుకోల సరస్వతి టికెట్ కోసం పట్టుబడుతున్నారు. వీరిలో ఒకరి పేరు జాబితాలో ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది. ఖానాపూర్‌లో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు, సిట్టింగ్ ఎమ్మెల్యే రేఖానాయక్, చారులత రాథోడ్‌తో పాటు పలువురు టికెట్ ఆశిస్తున్నారు. సామాజిక సమీకరణాల దృష్ట్యా వెడ్మ బొజ్జు పేరు దాదాపు ఖరారయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. సిర్పూర్‌లో రావి శ్రీనివాస్, కృష్ణారెడ్డిలు టికెట్ కోసం పోటీపడగా.. రావి శ్రీనివాస్ పేరు దాదాపు ఖరారైందని తెలుస్తోంది. ఇక చెన్నూర్ సీటును సీపీఐకి కేటాయించాలని కాంగ్రెస్ భావిస్తోంది. కానీ ఇక్కడ కాంగ్రెస్ నుంచి మాజీఎమ్మెల్యే నల్లాల ఓదేలు, డా.రాజా రమేష్‌బాబు, నూకల రమేష్ వంటి కీలక నాయకులు టికెట్ ఆశిస్తున్నారు. దీంతో చెన్నూర్ నియోజకవర్గాన్ని కాంగ్రెస్‌కే కేటాయించాలని పట్టుబడుతున్నారు. కానీ ఆ పార్టీ అధిష్టానం నుంచి మాత్రం స్పష్టమైన హామీ రాలేదని ఆ పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. దీంతో కాంగ్రెస్ రెండో జాబితాపై ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

ముధోల్‌లో స్వల్ప ఉద్రిక్తత

మాట్లాడారు. వెంటనే నిందితులను గుర్తించి సాయంత్రం వరకు అరెస్టు చేస్తామని ఏఎస్పీ హామీనివ్వటంతో ఆందోళన విరమించారు. దీంతో రోడ్డుపై రాకపోకలు యధావిధిగా కొనసాగాయి. ఈ విషయం తెలుసుకున్న ఆర్డీఓ కోమల్‌రెడ్డి, తహసీల్దార్ అతికొద్దీన్ సంఘటనకు గల కారణాలను ముధోల్ సీఐ వినోద్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ముధోల్‌లో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. వివిధ పోలీస్‌స్టేషన్ల నుంచి పోలీస్ సిబ్బందిని, కేంద్ర బలగాలను వెంటనే రప్పించారు. ప్రధాన కూడళ్లలో పికెటింగ్‌లతో పాటు నిరంతరం పెట్రోలింగ్‌ను ముమ్మరం చేశారు. భద్రతకు భరోసా కల్పించడం కోసం ముధోల్ వీధుల్లో కేంద్ర బలగాలతో పాటు స్థానిక పోలీసులతో భారీ పోలీసు కవాతు నిర్వహించారు. సాయంత్రం అనుమానితులను అదుపులోకి తీసుకున్నామని సీఐ తెలిపారు.

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం


బేలలో..

జాతీయ రహదారిపై రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు గంభీర్ ఠాక్రె మాట్లాడుతూ నవంబర్ నెలలో రైతుల ఖాతాల్లో జామ కావాల్సిన రైతుబంధు డబ్బుల విషయంలో రేవంత్‌రెడ్డి ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం సమంజసం కాదన్నారు. రైతులకు వ్యతిరేకంగా ఫిర్యాదు చేసిన కాంగ్రెస్‌కు ప్రజలు, రైతులు ఎన్నికల్లో బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు జక్కుల మధుకర్, నాయకులు సతీష్ పవార్, విపిన్ ఖోడె, మధుకర్ గొడే, మధు, విఠల్ వరాడే, తానుభా ఠాక్రే, విశాల్ గొడే, సాదిక్ పాల్గొన్నారు.

కృషి విజ్ఞాన కేంద్రంలో చేపల పెంపకంపై శిక్షణ

నవతెలంగాణ-తాండూర్

మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లోని వనరులు, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా నవంబర్ 2 నుండి 25 మంది రైతులకు 5రోజులపాటు కృషి విజ్ఞాన కేంద్రంలో చేపల పెంపకం, వాటి విలువ ఆధారిత ఉత్పత్తుల మీద శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ కృష్ణ తెలిపారు. ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలనుకునే రైతులు కృషి విజ్ఞాన కేంద్రం బెల్లంపల్లిని సందర్శించి తమ వివరాలను అందించాలని కోరారు. మొదటి 25మంది రైతులను గుర్తించి వారికి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఆసక్తిగల రైతులు కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించి వివరాలను ఈ నెల 30లోపు పొందుపర్చుకోవాలన్నారు.

పథకాలను అడ్డుకుంటే ప్రజలే బుద్ధి చెబుతారు

- జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్

నవతెలంగాణ-ఉట్నూర్

తెలంగాణ ప్రభుత్వం రైతులకు, ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంటే వాటిని అడ్డుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు రానున్న రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్తారని జెడ్పి చైర్మన్ జెడ్పి చైర్మన్ రాథోడ్ జనార్ధన్ అన్నారు. గురువారం బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజలు బీఆర్ఎస్ పక్షాన ఉన్నారన్న అక్కసుతో కాంగ్రెస్ అనేక కుట్రలకు పాల్పడుతుందని, ఇందులో భాగంగా తాజాగా రైతుబంధు పథకం డబ్బులు వేయొద్దని కేంద్ర ఎన్నికల కమిషన్‌కు ఉత్తం కుమార్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి ఫిర్యాదు చేయడం ఏంటని ప్రశ్నించారు. వారికి ప్రజలు, రైతులపై ప్రేమ లేదని, పథకాలు ఆపాలని చూస్తున్నారని ఆరోపించారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ నాయకులకు గట్టి బుద్ధి చెబుతారని జోష్యం చెప్పారు. శనివారం ఎంపీడీవో గ్రౌండ్‌లో మంత్రి హరీష్‌రావు బహింగ సభ ఉన్న నేపథ్యంలో సభకు అధిక సంఖ్యలో ప్రజలు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పంద్ర జైవంత్ రావు, వైస్ ఎంపీపీ బాలాజీ, పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కందుకూరి రమేష్, నాయకులు సింగారే



భరత్, దాసండ్ల ప్రభాకర్, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేష్, సెడ్మకి సీతారాం పాల్గొన్నారు.

బీఎస్‌పీ కార్యకర్తలను బెదిరిస్తే ఊరుకునేది లేదు

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

బీఎస్‌పీ కార్యకర్తలను బెదిరిస్తే ఊరుకునేది లేదని ఆ పార్టీ మండల అధ్యక్షుడు దేవాజీ అన్నారు. గురువారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మండలం అభివృద్ధికి నోచుకోకుండా ఉందని, ఎన్నికల్లో ఓడిపోతాననే భయంలో అధికార పార్టీ నాయకులు బీఎస్‌పీ కార్యకర్తలను బెదిరిస్తున్నారని తెలిపారు. ఇవి భయపడే రోజులు కావని, వచ్చేవి బహుజన రోజులేనని పేర్కొన్నారు. అధికార పార్టీ నాయకులు చేసిన అక్రమాలను బయట పెడతామన్నారు. అధికార పార్టీ వల్ల నష్టపోయిన బాధితులకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి సోయం చిన్నయ్య, అసెంబ్లీ కార్యదర్శి, నియోజకవర్గ ప్రచార ఇన్‌చార్జి కొండా రాంప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి బాబాజీ, మండల ఇన్‌చార్జి షరీఫ్, ఆశన్న పాల్గొన్నారు.

పండరిపూర్ పాదయాత్రను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-ఉట్నూర్

నవంబర్ 15 నుండి నిర్వహించే పండరిపూర్ పాదయాత్రను విజయవంతం చేయాలని జెడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ సూచించారు. గురువారం పాత ఉట్నూర్‌లోని ఆయన నివాసంలో ప్రతి సంవత్సరం జరిగే పండరిపూర్ పాదయాత్రపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసిఫాబాద్ జిల్లా పండరిపూర్ వెళ్లేందుకు వచ్చే నెల 15నుండి పాదయాత్ర ప్రారంభిస్తామన్నారు. ఈ యాత్ర జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ వరకు సాగుతుందన్నారు. అనంతరం రైల్‌లో భక్తులు ప్రయాణం చేస్తారని పేర్కొన్నారు. యాత్రలో పాల్గొనే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కల్గకుండా తగు ఏర్పాట్లు చేసేందుకు సన్నాహాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రామారావ్, రాందాస్ నాయక్, తుకారాం మహారాజ్, గులాబ్ మహారాజ్, శ్రీనివాస్ మహారాజ్, దావుల రమేష్, వెంకట్రావు మహరాజ్, బాలాజీ మహరాజ్, కెరబ మహరాజ్, రాజ్‌బా మహరాజ్ పాల్గొన్నారు.

మట్కా నిర్వాహకుడి అరెస్ట్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ డి.సాయినాథ్ అధ్వర్యంలో సీసీఎస్ సిబ్బంది గురువారం దాడులు నిర్వహించారు. పట్టణంలోని శివాజీ చౌక్‌లో మట్కా నిర్వహిస్తున్నరన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించి మారుతి అనే వ్యక్తిని పట్టుకున్నారు. ఆయనను అదుపులో తీసుకొని విచారించగా మహారాష్ట్రకు చెందిన ఇద్దరు వ్యక్తులు గోల్‌రాయ్, ప్రేమ్‌రాయ్‌తో కలిసి ఆన్‌లైన్‌లో మట్కా నిర్వహిస్తున్నట్లు ఒప్పుకున్నాడు. మారుతి వద్ద మట్కాకు సంబంధించిన రూ.25,500 నగదు, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

ప్రజల మనోధైర్యానికే పోలీసుల కవాతు

నవతెలంగాణ-ఆదిలాబాద్

ఎన్నికల నేపథ్యంలో ప్రజల మనోధైర్యానికి గురువారం నస్పూర్‌లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్టు మంచిర్యాల రూరల్ సీఐ సంజీవ్ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజలకు పూర్తి విశ్వాసం నింపాలని ఉద్దేశంతో ర్యాలీ తీశామన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు భద్రత కల్పిస్తున్నామని పేర్కొన్నారు. రాబోయే శాసనసభ ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రవికుమార్, కేంద్ర పోలీస్ బలగాలు పాల్గొన్నాయి.

భీం వర్ధంతికి ఆదిలాబాద్ కలెక్టర్‌కు ఆహ్వానం

నవతెలంగాణ-కెరమెరి

ఈ నెల 28న కుమురం భీం వర్ధంతికి హాజరు కావాలని ఎంపీపీ పెందూర్ మోతీరాం ఆధ్వర్యంలో ఆదిలాబాద్ కలెక్టర్‌ను గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆహ్వాన ప్రతిని కలెక్టర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు ధర్ము, భరత్‌భూషణ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఎన్నికల ప్రచారం

కౌటాల : మండలంలోని నాగేపల్లి గ్రామంలో గురువారం మండల అధ్యక్షుడు ఆదే వసంత్‌రావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే కోనేరు కోనప్పను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎళ్లవేళల కృషి చేస్తున్న ఎమ్మెల్యేను గుర్తుంచుకోవాలని ప్రజలకు సూచించారు. కష్టసుఖాలు చూసుకునే ఎమ్మెల్యేపై బీఎస్‌పీ, బీజేపీ నాయకులు జీర్ణించుకోలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో సీఎం అనేక సంక్షేమ పథకాలతో దేశంలోనే మొదటిస్థానం పొందారని తెలిపారు. ఇటీవల విడుదల చేసిన మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగకరంగా ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు సెండె నాందేవ్, కావుడే బిక్కు, వడాయి మారుతి, గుర్లె గణపతి, వసాకె భీంరావ్ పాల్గొన్నారు.

బొజ్జవార్ ఆలయంలో మహాన్నదానం

ఆదిలాబాద్‌టౌన్ : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్ఠించిన శారదామాత విగ్రహ నిమజ్జన కార్యక్రమాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. గురువారం పట్టణంలోని బొజ్జావార్ ఆలయంలో దుర్గాదేవిని ప్రతిష్టించారు. ఈ నేపథ్యంలో గురువారం మహాన్నదానం ఏర్పాటు చేశారు. అమ్మవారి ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం అన్నదానం ప్రారంభించారు. కాలనీతో పాటు చుట్టుపక్కల వార్డులకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

ప్రజల అభివృద్దే బీఆర్ఎస్ ఎజెండా



నవతెలంగాణ-ముధోల్

బీఆర్ఎస్ పార్టీ ఎజెండా తెలంగాణ అభివృద్దేనని మండల రైతుబంధు అధ్యక్షుడు రామ్‌రెడ్డి అన్నారు. మండలంలోని గన్నోర, వడ్తాల గ్రామంలో గురువారం బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ముధోల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు లావణ్య కిష్టయ్య, రూపాదేవి విఠల్‌రెడ్డి, నాయకులు రవింధర్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, పోతన్నయాదవ్, మురళీ, తిరుపతిరెడ్డి, దిగంబర్, దూమా నాయక్, గంగాధర్ పాల్గొన్నారు.

వరిధాన్యం కొనుగోలుకు మిల్లర్లు సహకరించాలి

- అదనపు కలెక్టర్ ఎల్ కిషోర్ కుమార్



నవతెలంగాణ-నిర్మల్

వానాకాలం 2023-24 సీజన్‌కు వరి ధాన్యం కొనుగోలుకు మిల్లర్లు సహకరించాలని అదనపు కలెక్టర్ ఎల్ కిషోర్ కుమార్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వానాకాలం ధాన్యం కొనుగోలుకు సంబంధించిన అధికారులు, మిల్లర్లు, లారీ కాంట్రాక్టర్లతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023-24 వానాకాలం దాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆయా సెంటర్లకు గన్ని బ్యాగుల సరఫరా ప్రాధాన్యత క్రమంలో పంపిస్తున్నామని తెలిపారు. ధాన్యం కుప్పలు ఉన్న దగ్గర మైశ్చరైజ్ వచ్చే వరకు ఆరబెట్టాలని రైతులకు సూచించారు. ధాన్యం కొనుగోలు సెంటర్ల వద్ద ప్యాడి క్లీనర్స్ ద్వారా తూర్పారబట్టాలని తెలిపారు. మిల్లర్ల వద్దకు ధాన్యాన్ని పంపకముందే శుద్ధి చేసి పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు. దాన్యం కొనుగోలుకు వ్యవసాయ శాఖ ఏఈఓలు క్షేత్రస్థాయిలో సహకరించి, సక్రమంగా జరిగేలా పర్యవేక్షించాలని తెలిపారు. గన్ని బ్యాగుల కొరకు పౌరసరఫరాల సంస్థ మేనేజర్‌ను, మైశ్చరైజ్, వేయింగు మిషన్‌లు, టార్పాలిన్ల కోసం మార్కెటింగ్ ఏడీని సంప్రదించాలని తెలిపారు. మిల్లర్లు ధాన్యం ఇప్పటికే వస్తున్నందున అవసరమైన గోదాములను సిద్ధం చేసుకోవాలన్నారు.

అదే విధంగా లారీలు వచ్చినవి వచ్చిన వెంటనే హమాలీల ద్వారా దింపుకోవాలని కోరారు. గంటల తరబడి లారీలను వేచి ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం సరఫరా చేస్తున్నా లారీ కాంట్రాక్టర్లు విధిగా ధాన్యాన్ని లారీలో లోడ్ చేశాక టార్పాలైన్లను కప్పాలని సూచించారు. పెండింగ్ సీఎంఆర్ నిర్దేశిత సమయంలో డెలివరీ చేయాలని ఆదేశించారు. సమావేశంలో డీఎస్ఓ అలి, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకల, వ్యవసాయ శాఖ డీఏఓ అంజి ప్రసాద్, డీసీఓ శ్రీనివాస్, డీఆర్డీఓ విజయలక్ష్మి, రైస్ మిల్లుల సంఘం ప్రతినిధులు, లారీ కాంట్రాక్టర్స్ పాల్గొన్నారు.

మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వ కొనుగోళ్లు



నవతెలంగాణ-కుభీర్

రైతులకు మద్దతు ధర కల్పించేందుకే ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లు చేపడుతుందని మార్క్‌ఫెడ్ డీఎం ప్రవీణ్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సోయా కొనుగోళ్లు ప్రారంభించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న ఆందోళన చెందవద్దని రైతులు పండించిన ప్రతి గింజలను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. రైతులకు కనీస మద్దతు ధర క్వింటల్‌కి రూ.5వేల 600 ధర కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఆయా గ్రామాల్లోని రైతులు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి గంగన్న వ్యవయసా సహకార సంఘం సీఈఓ క్రాంతి కుమార్, సిబ్బంది రమణ, శివరాం, రైతులు ఉన్నారు.

అభివృద్ధే లక్ష్యంగా పనిచేసే ఐకేరెడ్డిని గెలిపించాలి



నవతెలంగాణ-సారంగాపూర్

అభివృద్దే లక్ష్యంగా పనిచేసే మంత్రి ఐకేరెడ్డిని గెలిపించాలని పారిశ్రామిక వేత్త అల్లోల మురళీధర్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు నల్ల వెంకట్ రామ్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని జామ్, బోరిగాం, నాగపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజాల శ్రేయస్సు కోరి సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో రూపొందించారని అన్నారు. అభివృద్దే లక్ష్యంగా పనిచేసే నిర్మల్ జిల్లా సాధకులు ఐకేరెడ్డి హ్యాట్రిక్ విజయం సాధించేందుకు కారు గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, సొసైటీ చైర్మెన్ నారాయణరెడ్డి, మాణిక్‌రెడ్డి, ఏఎంసీ చైర్‌పర్సన్ ఆశ్రిత శ్రీనివాస్‌రెడ్డి మాజీ చైర్మెన్ రాజ్ మహమ్మద్, రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ మాధవ్ రావు, సర్పంచులు రాజారెడ్డి, సురేష్, నాయకులు దిలీప్, బోజన్న పాల్గొన్నారు.

ఓమన్‌లో మృతిచెందిన వ్యక్తి అంత్యక్రియలు

నవతెలంగాణ-దిలావర్‌పూర్

మండలకేంద్రానికి చెందిన జుంబెర చిన్న ముత్యం(51) కుటుంబ పోషణకు ఓమన్ (మస్కట్) దేశానికి వెళ్లాడు. అక్కడ ఆయనకు ఉన్నట్టుండి శుక్రవారం గుండెపోటు రావడంతో అకస్మాత్తుగా మృతి చెందాడు. ఆయన మరణవార్త విన్న కుటుంబీకుల రోదనలు మిన్నంటాయి. మృత దేహం గురువారం స్వగ్రామం దిలావర్‌పూర్‌కు చేరుకోగా అంత్యక్రియలు పూర్తిచేశారు. కుటుంబం ఆయన సంపాదన మీదే ఆధారపడి ఉంది. ఇకపై ఎలాంటి ఆధారం లేని కుటుంబీకులను చూసి గ్రామస్తులంతా కంటతడి పెట్టారు. మృతునికి భార్య రాధ, కుమర్తెలు స్వాతి, శ్వేత, కుమారుడు హర్షిత్ ఉన్నారు.

అసంతృప్తిలో జానుబాయి



నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్

పెంబి జెడ్పీటీసీ జానుబాయి తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. ఖానాపూర్ నియోజకవర్గంలో బీజేపీలో కీలకంగా వ్యవహరించిన జానుబాయి, బీజేపీ ఖానాపూర్ నియోజకవర్గ టికెట్టు రాథోడ్ రమేష్‌కు కేటాయించడంతో ఆమె అసంతృప్తికి వ్యక్తం చేశారు. గత కొంత కాలంగా పార్టీ కార్యక్రమాల్లో చూరుగ్గా పాల్గొంటు, పార్టీ ఇచ్చిన కర్తవ్యలను నిర్వహించింది. మొదటి నుంచి తనకే టికెట్టు వస్తుందన్న నమ్మకంతో ఉన్న ఆమె రాథోడ్ రమేష్‌కు ఇవ్వడంతో ఆమె నిరాశే ఎదురైంది. మొదట కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఆమెకు 2019లో స్థానిక సంస్థల ఎన్నికల్లో పెంబి జెడ్పీటీసీ అభ్యర్థిగా ఆ పార్టీ టికెట్ ఇవ్వకపోవడంతో ఇండిపెండెంట్‌గా పోటీ చేసి గెలిచారు. కొంత కాలం తర్వాత ఎమ్మెల్యే రేఖానాయక్ సమక్షంలో అప్పటి టీఆర్ఎస్ పార్టీలో చేరారు. మూడేండ్లు ఆపార్టీలో కొనసాగిన ఆమె ఎమ్మెల్యేతో కుదరక ఏడాది కింద బీజేపీలో చేరారు. అప్పటి నుంచి పార్టీ నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొంటూ వచ్చారు. ఖానాపూర్ టికెట్‌పై ఆశలు పెంచుకున్నారు. గిరిజన కోటాలో మహిళగా తనకు ప్రాధాన్యతనిచ్చి టికెట్ కేటాయిస్తుందన్న విశ్వాసంతో ఉన్నారు. బీజేపీ అధిష్ఠానం మాజీ ఎంపీ రమేష్ రాథోడ్‌ను అభ్యర్థిగా ప్రకటించింది. ఈ పరిణామాన్ని జీర్ణించుకోలేని జానుబాయి పార్టీ తీరుపై తీవ్రస్తాయిలో విమర్శలు చేశారు. తనకు అన్యాయం చేసిన బీజేపీకి తగిన బుద్ధి చెబుతానని హెచ్చరించారు. ఆమె చేసిన విమర్శలు స్థానింగా చర్చానీయాంశ మవుతున్నాయి.

తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు స్థానం లేదు

- మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి
- బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-నిర్మల్

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు స్థానం లేదని నిర్మల్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. గురువారం బీజేపీ కిషన్ మోర్చా నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎలాల ముత్యంరెడ్డి, బీజేపీ మండల కార్యవర్గ సభ్యులు కొప్పెల ముత్యంరెడ్డి, బీజేపీని వీడి గులాబీ గూటికి చేరారు. శాస్త్రినగర్‌లోని క్యాంప్ కార్యాలయంలో గురువారం మంత్రి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి శరవేగంగా జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజా సంక్షేమ పథకాలతో తిరుగులేని విధంగా పాలన కొనసాగిస్తున్న బీఆర్ఎస్‌ను ప్రజలు మరొక్కసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్, సోన్ మండలం పాక్‌పట్ల సర్పంచ్ ఏల్చల గంగారెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు అల్పాహారం పంపిణీ



నవతెలంగాణ-ముధోల్

మండలంలోని తరోడా ఉర్దూ మీడియం ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం మండల విద్యాధికారి మైసజీ విద్యార్థులకు అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించారు. రెండో విడుతలో భాగంగా పాఠశాలల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన అల్పాహార కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. క్రమం తప్పకుండా పాఠశాల లకు హాజరుకావాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు కన్న కలలను సహకారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కడెం

బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జొన్నల చంద్రశేఖర్ గుప్తా, నిర్మల్ జిల్లా జెడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండీ రఫిక్ అహ్మద్ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని కల్లెడ గ్రామంలో పోలింగ్ బూత్ పరిధిలోని వంద మందికి ఒక పోలింగ్ బూత్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కల్లెడ గ్రామ సర్పంచ్ లావణ్య తిరుపతి, ఉపసర్పంచ్ దుర్గయ్య, కల్లెడ గ్రామ అధ్యక్షులు వెంబడి శేఖర్, కడెం సోషల్ మీడియా మండల అధ్యక్షులు ఎండీ హసీబ్, పార్టీ నాయకులు గంగాధర్, మల్లేష్, శివయ్య, కొమురయ్య, అంజన్న, నాగరాజు, వెంకటేష్, నర్సయ్య, రమేష్, లింగన్న, వెంకన్న, మల్లేష్, భూమన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ నిమజ్జనం



నవతెలంగాణ-తలమడుగు

బతుకమ్మ సంబరాలతో 11 రోజుల పాటు గ్రామాలు, వీధులు కొలహలంగా మారాయి. గురువారం మండలంలోని సుంకిడి గ్రామంలో బతుకమ్మ నిమజ్జనోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలు అందంగా అలంకరించిన బతుకమ్మలతో వచ్చారు. వాటి చుట్టూ తిరుగుతూ ఆడిపాడారు. అనంతరం గ్రామ సమీపంలోని వాగులో నిమజ్జనం చేశారు. యువతులు, మహిళలు సాంప్రదాయ దుస్తుల్లో ఆకట్టుకున్నారు. గ్రామ సర్పంచ్ మహేందర్ యాదవ్ గ్రామం నుంచి వంతెన వరకు వీధి దీపాలను ఏర్పాటు చేశారు.



నిన్న జై కేసీఆర్..ఇప్పుడు విమర్శలా..?

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే జోగు రామన్న



నవతెలంగాణ-తాంసి

నిన్నటి వరకు జై కేసీఆర్ అని పదవీ అనుభవించి స్వార్థ రాజకీయ కోసం ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్‌ను విమర్శించడం తగదని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా అనిల్ జాదవ్‌కు మద్దతుగా మండల స్థాయి కార్యకర్తలు బైక్ ర్యాలీ, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అధితులుగా జోగు రామన్న, నియోజకవర్గ ఇన్‌చార్జి గోడం గణేష్, డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి హాజరయ్యారు. ముందుగా కప్పర్ల నుండి జామిడి మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సభ స్థలిలో మహిళలతో కలిసి అధితులు బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ నిన్న, మొన్నటి వరకు జై తెలంగాణా జై కేసీఅర్ అని పదవీ అనుభవించిన నాయకులు, ప్రజాప్రతినిధులు రాజకీయ ప్రయోజనాల కోసం ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారన్నారు. అలాంటి వారిని ప్రజలు, కార్యకర్తలు గుర్తుంచుకుంటారన్నారు. పార్టీ బలపరిచిరన అభ్యర్థి అనిల్ జాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించేల కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని వివరించాలన్నారు. తాంసి మండలం బీఆర్ఎస్‌కు కంచుకోటాని, కాంగ్రెస్, బీజేపీల మాటలు ఎవరు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. అందరిని కలుపుకుపోయే మనస్తత్వం ఉన్న వ్యక్తి అనిల్ యాదవ్ అని అలాంటి వ్యక్తిని భారీ మెజార్టీతో గెలిపించుకొని మీ మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకొవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజు, ఎంపీపీ మంజుల శ్రీధర్ రెడ్డి, కన్వీనర్ అరుణ్, వైస్ ఎంపీపీ ముచ్చ రేఖా రఘు, మండల కోఆర్డినేటర్ గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

బోథ్ : ప్రభుత్వ పథకాలే పార్టీని గెలిపిస్తాయని ఎంపీపీ తుల శ్రీనివాస్, జెడ్పీటీసీ సంధ్యారాణి అన్నారు. మండలంలోని బోథ్, సోనాల, జీడిపల్లి, పార్డి-బి, కేశవ్‌గూడ, కన్గుట్ట గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి తరపున ప్రచారం ప్రారంభించారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని గడప గడపకు తెలియజేస్తూ కరపత్రాలను అందించారు. బోథ్ మండలంలో రానున్న రోజుల్లో విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు భారీగా రావలంటే బీఆర్ఎస్ బలపరిచిన అనిల్ జాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీధర్‌రెడ్డి, సురేందర్ యాదవ్, కదం ప్రశాంత్, నారాయణ్ రెడ్డి, అల్లకొండ ప్రశాంత్, మల్లెపూల సుభాష్, బుచ్చన్న, బీరం రవి, రఫీ, నారాయణ పాల్గొన్నారు.

వెడ్మ రాము చేసిన సేవాలు ఎనలేనివి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జల్ జంగల్ జమీన్ కోసం చేసిన పోరాటంలో కుమురం భీంతో కలిసి ఆదివాసీ సంస్కృతి, సాంప్రదాయాలను అభివృద్ధి పరచడానికి వెడ్మ రాము చేసిన సేవలు ఎంతో గొప్పవని ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. తిర్యాణి మండలంలోని ఏదులపాడు గ్రామంలో నిర్వహించిన వెడ్మ రాము 36వ వర్ధంతి వేడుకలను ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమ సమయంలో రాము తన ఆటపాటలతో గ్రామాల్లోని గిరిజనులను చైతన్య పరిచారని గుర్తు చేశారు.

11లోపు ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లించాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో ప్రభుత్వ ప్రయివేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలు చదువుతున్న విద్యార్థులు నవంబర్ 11 లోపు పరీక్ష ఫీజు చెల్లించాలని ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి శంకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం జనరల్‌కు రూ.510, ఒకేషనల్‌కు రూ.730 ఫీజు ఉంటుందని పేర్కొన్నారు. ఆలస్య రుసుం రూ.100తో నవంబర్ 23 వరకు, రూ. 500తో డిసెంబర్ 4 వరకు, రూ. 1000తో డిసెంబర్ 13 వరకు, రూ.2వేలతో డిసెంబర్ 20 వరకు ఫీజు చెల్లించే అవకాశం ఉందని, యాజమాన్యాలు, విద్యార్థులు గమనించాలని పేర్కొన్నారు.

రెండు బైక్‌లు ఢీకొని ఇద్దరికి గాయాలు

నవతెలంగాణ-సిరికొండ

రెండు బైక్‌లు ఢీకొని ఇద్దరికీ గాయాలైన సంఘటన గురువారం మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని జాకీర్ గూడ గ్రామానికి చెందిన నందు, తేజాపూర్ గ్రామానికి చెందిన రమేష్ ద్విచక్రవాహనాలపై ఎదురెదురుగా వచ్చి ఢీకోట్టుకున్నారు. దీంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని ఆస్పత్రికి తరలించారు.

అధికారం చేపట్టడం ఖాయం

నవతెలంగాణ-కౌటాల

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారం చేపడుతుందని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. గురువారం మండలకేంద్రంలోని ఆయన నివాసంలో కౌటాల, చింతలమానెపెల్లి, సిర్పూర్(టి) కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాలు, అన్ని కులాల వారికి సమన్యాయం చేస్తూ అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అన్నారు. గడిచిన పదేండ్ల పాలనలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. 60 ఏండ్ల పాలనలో జరగని అభివృద్ధి పదేండ్లలో ప్రపంచ దేశాలే తెలంగాణ దిక్కు చూసేల జరిగిందన్నారు. గ్రామాలకు రోడ్లు, వంతెనలు, పాఠశాలల భవనాలు, కళాశాలలు, విద్య, వైద్యం అందరికి అందుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, దాని కోసం ప్రతి ఒక కార్యకర్త కృషి చేయాలన్నారు.

బీఆర్ఎస్‌ను భూస్థాపితం చేయాలి



నవతెలంగాణ-నిర్మల్

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను భూస్థాపితం చేస్తేనే తెలంగాణకు బంగారు భవిష్యత్ ఉంటుందని నిర్మల్ కాంగ్రెస్ అభ్యర్థి, డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గాంధీనగర్, బుధవార్‌పేట్ కాలనీకి చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు శివకుమార్, నాందేడపు చిన్ను ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ అవసరాల కోసం వాడుకొని, తర్వాత చీకొడుతారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి నడుస్తుందని, అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఆరు గ్యారంటీ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉంటారన్నారు. కాంగ్రెస్ గెలుపుకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి ఎంపీపీ పరామర్శ

నవతెలంగాణ-ఆసిఫాబాద్

మాతృ వియోగం పొందిన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బోనగిరి సతీష్ బాబును ఎంపీపీ మల్లికార్జున్ పరామర్శించారు. సానుభూతి తెలియజేస్తూ ఆయనకు ధైర్యం చెప్పారు. ఆయన వెంట సింగల్ విండో చైర్మెన్ అలీబీన్ అహ్మద్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అహ్మద్ బిన్ అబ్దుల్లా, నాయకులు సయ్యద్ నిసార్, ఎండీ అహ్మద్, శ్యామ్ రావు పాల్గొన్నారు.

జడ్పీఎస్ఎస్‌లో సీసీ కెమెరా ఏర్పాటు



నవతెలంగాణ-కాగజ్‌నగర్

పట్టణంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో గురువారం సీసీ కెమెరా ఏర్పాటు చేశారు. ఇటీవల పాఠశాలకు పదోన్నతిపై వచ్చిన హెచ్ఎపం ఎస్.వెంకటరాజయ్య తన సొంత ఖర్చుతో సీసీ కెమెరా ఏర్పాటు చేసి ఉపాధ్యాయులతో కలిసి ప్రారంభించారు. పాఠశాల భద్రత దృష్ట్యా కెమెరా ఏర్పాటు చేసినట్టు హెచ్ఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చారి ముకుందం, జాడి కేశవ్, శ్యాంసుందర్, అనీస్‌అహ్మద్, పద్మజ, రోజారమణి, కొండు కృష్ణ, సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు.

28న ఆదిలాబాద్‌కు మంత్రి హరీష్ రావ్

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

ఎన్నికల ప్రచారంలో భాగంగా 28న ఆదిలాబాద్ మంత్రి హరీష్‌రావ్ ఆదిలాబాద్‌కు రానున్నట్లు ఎమ్మెల్యే జోగు రామన్న తెలిపారు. జిల్లా కేంద్రంలోని డైట్ మైదానంలో నిర్వహించే మంత్రి హరీష్ రావ్ ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను గురువారం పరిశీలించారు. సభకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. గ్రామాల నుంచి ప్రజలను తరలించేల కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈయన వెంట డీసీసీబీ చైర్మెన్ అడ్డిభోజారెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు అజయ్, నాయకులు పరమేశ్వర్, పోతారెడ్డి, ప్రశాంత్, ఇబ్బు, రఘు ఉన్నారు

వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన

నవతెలంగాణ-వాంకిడి

మండలంలోని ఇందాని పరిధి నవెగూడ గ్రామంలో గురువారం ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రతపై గ్రామస్తులకు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామసభ నిర్వహించి బీపీ, షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అంటు వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి రవిదాస్ ఏఎన్ఎం కాంత, సిబ్బంది సుచరిత, జ్యోతి పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌లో రూ.కోటీ 7లక్షలకు పైగా నగదు సీజ్



ఫిర్యాదుల కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఎన్నికల కోడ్ దృష్ట్యా ఎలాంటి ఆధారాలు చూపించకుండా రూ. 50 వేల కంటే ఎక్కువ నగదును వెంట తీసుకెళ్తె సీజ్ చేస్తామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో జిల్లా ఫిర్యాదుల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల కోడ్ నేపథ్యంలో భారత ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం రూ. 50వేల కంటే ఎక్కువ నగదును ఎటువంటి ఆధారపత్రాలు లేకుండా ప్రజలు వెంట తీసుకువెళ్తె కోడ్ ఉల్లంఘన చేసినట్లు అవుతుందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు రూ. కోటి 7లక్షల 50వేల650 నగదును సీజ్ చేశామన్నారు. ఇందులో ఆధారాలు చూపించిన వారికి ఉత్తర్వుల ద్వారా రూ.44 లక్షల 73,250 తిరిగి చెల్లించామన్నారు. మిగిలిన రూ. 62లక్షల77,400 తగిన ఆధారాలు జిల్లా ఫిర్యాదుల కమిటికి సమర్పించాలన్నారు. విచారణ చేపట్టి సాధ్యమైనంత త్వరగా అందిస్తామన్నారు. రూ.10 లక్షల కంటే ఎక్కువ నగదు ఉంటే ఐటీకు అందించడం జరుగుతుందని, ఒక వ్యక్తి ద్వారా రూ.40 లక్షలను సీజ్ చేసి ఐటీశాఖకు అప్పగించామన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు. అంతకు ముందు స్థానిక టీటీడీసీ, పెన్‌గంగా గెస్ట్‌హౌస్‌ను పరిశీలించి ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. సమావేశంలో జడ్పీ సీఈఓ గణపతి, డీసీఓ మోహన్, డీటీఓ హారిక, ఆదాయపు పన్ను శాఖ నోడల్ అధికారి పార్థసారథి, కలెక్టరేట్ పర్యవేక్షకులు రాజేశ్వర్, నలంద ప్రియ పాల్గొన్నారు.

కాంగ్రెస్ రైతు వ్యతిరేక పార్టీ

- ఈసీకి ఫిర్యాదుతో ఇది మరోసారి రుజువైంది
- మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

నవతెలంగాణ-నిర్మల్

రైతుబంధును ఆపాలని ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయడంతో కాంగ్రెస్ రైతు వ్యతిరేక పార్టీ అని, మరోసారి రుజువైందని మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దీన్ని బీఆర్‌ఎస్ ప్రభుత్వం తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. దీనిని తెలంగాణ రైతాంగం, తెలంగాణ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించాలన్నారు. జిల్లా కేంద్రంలోని శాస్త్రినగర్‌లోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈసీకి ఫిర్యాదుతో రైతాంగం పట్ల కాంగ్రెస్ పార్టీ కపట ప్రేమ బట్టబయలైందన్నారు. రైతాంగానికి నష్టం చేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను నిలదీయాలని పిలుపునిచ్చారు. రైతుబంధుపై అన్నదాతలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, ఎప్పటిలాగానే ప్రభుత్వం వేసంగి పంట సాయాన్ని నేరుగా వారి ఖాతాల్లోనే జమ చేస్తుందని తెలిపారు. రైతుబంధును ఆపాలని కాంగ్రెస్ పార్టీ చూడటం సరైందని కాదని వ్యాఖ్యానించారు. సమావేశంలో బీఆర్‌ఎస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణగౌడ్, నాయకులు పాల్గొన్నారు.

దిలావర్‌పూర్ : తెలంగాణలో రైతుబంధు పథకం నిలిపి వేయాలని కాంగ్రెస్ పార్టీ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం ఆ పార్టీ నాయకుల కుటిల రాజకీయానికి నిదర్శనమని మండల రైతుబంధు అధ్యక్షుడు కోడె రాజేశ్వర్ అన్నారు. దిలావర్‌పూర్ మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి రైతుల పట్ల ఉన్న కుటిల ప్రేమ ఇప్పుడు బయటపడిందని పేర్కొన్నారు. రైతుబంధు పథకం కొత్తగా తెచ్చిందేమి కాదని, ఈ పథకం గత ఐదు సంవత్సరాలుగా అమలవుతుందని తెలిపారు. పెట్టుబడి సాయం కింద ఇచ్చే రైతుబంధును అడ్డుకుని కాంగ్రెస్ పార్టీ ఏం సాధించాలనుకుంటుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కపట నీతిని తిప్పి కొట్టి అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీకి రైతులు పట్టం కట్టెందుకు సిద్ధంగా ఉన్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు పాల్దే అనిల్, దనె రవి, కోడె నవీన్, సప్పల రవి, సలీమ్, భాషు, అరుణ్, సప్పల నర్సయ్య, సుదీర్, గంగాధర్, అనిల్ పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి



నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

కడెం : రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెప్పాలని బీఆర్‌ఎస్ కడెం మండల అధ్యక్షులు జొన్నల చంద్ర శేఖర్ గుప్తా, కడెం జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మధ్యాహ్నం మండల కేంద్రంలోని హరిత రిసార్ట్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. దళితులు, రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న దళితబంధు, రైతుబంధు పథకాలను నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సంఘానికి లేఖ రాయడం సిగ్గుచేటన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓట్ల రూపంలో బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఖానాపూర్ : బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఆపాలనడం సిగ్గుచేటని, మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేందర్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాజ గంగన్న అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రైతుల జరిగే లబ్ధిని అడ్డుకుంటున్న ప్రజావ్యతిరేక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. నిరుపేద దళితులకు, రైతులకు లబ్ధి చేకూర్చే పథకాలను ఆపాలని అనడం సిగ్గుచేటు అన్నారు. దళితబంధు, రైతుబంధు పథకాలు అపాలంటూ కాంగ్రెస్ పార్టీ కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాయడాన్నీ తప్పుబట్టారు. ఆనాడు రైతులకు మూడు గంటల కరెంటు సరిపోతుందని, పీసీసీ అధ్యక్షుడు అన్నారని కరెంటు కోతల ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ మోహిత్, వైస్ చైర్మెన్ ఖలీల్, ఆకుల వెంకట్‌గౌడ్, పుప్పాల గజేందర్, పరిమి సురేష్, ఆమంద శ్రీనివాస్, కావలి సంతోష్ ఉన్నారు.

విద్యుత్ లైన్, నూతన డీటీఆర్ ప్రారంభం



నవతెలంగాణ-దస్తురాబాద్

మండల కేంద్రంలోని పెద్ద చెరువు దగ్గర నూతన విద్యుత్తు లైన్‌తో పాటు నూతన డీటీఆర్‌ను గురువారం గ్రామ సర్పంచ్ నీమ్మతోట రాజమణి శివయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రధాన చెరువు వరకు విద్యుత్తు స్తంభాలు లేకపోవడం ప్రతి ఏటా బతుకమ్మ ఉత్సవాలకు మహిళలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ అధికారుల సహకారంతో నూతన డీటీఆర్‌ను విద్యుత్తు లైను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. నూతన విద్యుత్ స్తంభాలను మంజూరు చేసినందుకు, విద్యుత్ ఏఈ కేశెట్టి శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివయ్య విద్యుత్ సిబ్బంది చరణ్‌దాస్, ప్రేమ్, నజీర్, బద్రి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీఓ

నవతెలంగాణ-ముధోల్

మండల కేంద్రంలోని బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 230, 231 నెంబర్ గల పోలింగ్ కేంద్రాలను గురువారం బైంసా ఆర్డీఓ కోమల్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పలు వివరాలను తహసీల్దార్ అతికోద్దీన్‌ను అడిగి తెలుసుకున్నారు.

వరి పైరుకు తెగులు... అన్నదాతల్లో గుబులు..

- క్షేత్రస్థాయిలో పరిశీలించని అధికారులు
- దిగుబడులు తగ్గుతాయని ఆందోళన

ఖానాపూర్ డివిజన్ పరిధిలో వరి పైరులు తెగుళ్ల బారిన పడుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రధానంగా సన్నరకం వరి పంటపై చీడపీడల ప్రభావం ఎక్కుగా ఉంది. క్షేత్రస్తాయిలో పరిశీలించి, తగిన సూచనలు ఇవ్వాల్సిన వ్యవసాయ అధికారులు కార్యాలయానికే పరిమితమవుతున్నారని రైతులు విమర్శిస్తున్నారు. డివిజన్ పరిధిలో చెరువులు, కుంటలు, బోరు బావులు, కాలువల కింద కలిపి ఈసారి 22,600 ఎకరాల్లో వరి సాగు చేశారు. దొడ్డు రకాలైన 1010, ఐఆర్ 64, కూనారం 1001, వరి వంగడాలు గొళిక దశలో ఉన్నాయి. సన్న గింజ రకాలైన రైతుమిత్ర, జై శ్రీరాం, కావేరి చింటు, ఆర్ఎన్ఆర్, పొట్ట దశలో ఉన్నాయి. పైరులను చీడ పీడలు ఆశిస్తుండటంతో దిగుబడులపై రైతులు ఆందోళన చెందుతున్నారు.

నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్



అనుకూలించని వాతావరణం...

ఈసారి పంట ప్రారంభ సమయంలో వర్షాలు ఏకదాటిగా కురిసాయి. అటు పిదప సాదారణ స్థాయిని మించి కాసిన ఎండలు పంటలను ప్రభావితం చేసినట్లు చెబుతున్నారు. తెగుళ్ల సోకిన వరి కుదుర్లు కుళ్లి పోతున్నట్లుగా మారుతున్నాయి. ఈ పాటికే ఎకరానికి రూ:18వేలు పెట్టుబడి కాగా, పిచికారి మందులకు అదనంగా ఖర్చు చేయాల్సిన దుస్థితి నెలకొన్నట్టు వాపోతున్నారు.

అందుబాటులో ఉండని ఏఓ...

స్థానిక వ్యవసాయ డివిజన్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న వ్యవసాయ అధికారి (ఏఓ) ఎప్పుడూ అందుబాటులో ఉండరని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. డివిజన్ పరిధిలో ఖానాపూర్, కడెం, పెంబి, దస్తురాబాద్ మండలాల్లోని 11 క్లస్టర్లలో ఏఈఓలు పనిచేస్తున్నారు. క్షేత్ర స్తాయిలో పంటల స్థితిగతులను పరిశీలించి రైతులకు తగు సూచనలు ఇవ్వాల్సిన ఏఓ విధుల పట్ల పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారన్న విమర్శలున్నాయి. ఏవైనా వ్యవసాయ సూచనల కోసం కార్యాలయానికి పోతే పంట క్షేత్రాల పరిశీలనలో ఉన్నట్టు తప్పుడు సమాచారమిస్తారని ఆయా గ్రామాల రైతలు ఆరోపిస్తున్నారు. కార్యాలయానికి ఏఓ ఎప్పుడు వస్తాడో, ఎప్పుడు వెళ్తాడో, ఆయనకే తెలియదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఏఓ తన విధానాన్ని మార్చుకొని పంట క్షేత్రాలను పరిశీలించి తగు సూచనలివ్వాలని కోరుతున్నారు.

గోపాల్ రైతు : శ్రీరాంనగర్

నేను నాలుగు ఎకరాల్లో సన్న రకం వరిసాగు చేశాను. పంట నిండు పొట్ట దశలో ఉంది. పంటకు చీడపీడలు ఆశిస్తున్నాయి. పొట్ట దశలో ఉన్న పైరుకు ఏ మందులు పిచికారి చేయాలో అంతుపట్టడం లేదు.



నవతెలంగాణ

కుమురంభీం ఆసిఫాబాద్

శుక్రవారం అక్టోబర్, 27 2023

మద్యం పట్టివేత

నవతెలంగాణ-బెజ్జూర్



పట్టుకున్న మద్యం

మండలంలోని కృష్ణపెల్లి గ్రామ సమీపంలో ఎస్సై విక్రమ్ ఆధ్వర్యంలో అక్రమ మద్యాన్ని గురువారం పట్టుకున్నారు. తనిఖీలు చేస్తున్న సమయంలో బెజ్జూర్‌కు చెందిన మంచర్ల శ్రీకాంత్ అనే వ్యక్తి మద్యాన్ని తరలిస్తుండగా పట్టుకున్నట్టు ఆయన తెలిపారు. 71 ఐబీ కోటర్స్, 78 ఆఫీసర్ చాయిస్, మూడు బీర్ కాటన్‌లు లభించాయని, వీటి విలువ సుమారు రూ.21 వేలు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో అక్రమంగా మద్యాన్ని సరఫరా చేస్తే కేసులు నమోదుచేస్తామని హెచ్చరించారు. పట్టుకున్న మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉత్తం కుమార్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-కెరమెరి

రైతులకు బీఆర్ఎస్ ప్రభుత్వం అందజేస్తున్న రైతుబంధు పథకంపై ఉత్తంకుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ శ్రేణుల గురువారం ప్రధాన రహదారిపై ఉత్తంకుమార్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ సయ్యద్ అబ్దుల్ కలాం మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం గత కొన్నేళ్లుగా రైతు బంధు పథకాన్ని అమలు చేస్తున్న నేపథ్యంలో రైతు బంధు పథకంపై మాజీ పీసీసీ ప్రెసిడెంట్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు సరికాదన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏనాడు రైతుల సంక్షేమం కోసం ఎలాంటి పథకాలు అమలు చేయని కాంగ్రెస్ ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాథోడ్ ఉత్తమ్ నాయక్, ఎంపీటీసీ ఇష్తేకార్ అహ్మద్, మాజీ ఎంపీటీసీ గోగర్ల రాజయ్య, సాంగ్వి సర్పంచ్ తొడసం జగన్నాథ్ రావు, బీఆర్ఎస్ నాయకులు యునూస్, రాంచందర్ పాల్గొన్నారు.

రెబ్బెన : తెలంగాణ రాష్ట్రంలో రైతులకు పెట్టుబడి గోస తీర్చే రైతుబంధు పథకంపై విషం కక్కిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ది చెప్పాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో గురువారం బీఆర్ఎస్ నాయకులు టీపీసీసీ మాజీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు., రైతుబంధు పథకాన్ని నిలిపివేయాలంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ లేఖ రాయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



వాంకిడి : రైతును నిలిపివేయాలని ఎన్నికల సంఘానికి లేఖ రాయడాన్ని నిరసిస్తూ మాజీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తం కుమార్ రెడ్డి దిష్టిబొమ్మను మండల కేంద్రంలో దహనం చేశారు. అంతర్రాష్ట్ర రహదారిపై బీఆర్ఎస్ నాయకులు దిష్టిబొమ్మనం దహనం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు, జెడ్పీటీసీ అజయ్ కుమార్, సర్పంచ్ బండె తుకారాం, ఎంపీటీసీ ప్రవీణ్, సరండి, గోయగావ్ సర్పంచులు కమలాకర్, మారుతి, ఉప సర్పంచ్ బాబ్జు, నాయకులు అశోక్, రవి, సత్యనారాయణ, చారి, శంకర్ పాల్గొన్నారు.

ఉద్యోగుల రక్షణకు సింగరేణి పటిష్ట చర్యలు

నవతెలంగాణ-రెబ్బెన

బెల్లంపల్లి ఏరియాలోని ఖైరిగూడ ఓసీపీ గని ఆవరణలో గురువారం 54వ రక్షణ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. రక్షణ తనిఖీ బృందం కన్వీనర్ బీహెచ్ వెంకటేశ్వర్‌రావు జీఎం(హెచ్‌ఆర్‌డీ) కార్పొరేట్ రక్షణ తనిఖీ బృందం బెల్లంపల్లి ఏరియా జీఎం డి రవిప్రసాద్‌తో కలిసి ఖైరిగూడ ఓసీని పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ గనుల్లో ఉద్యోగుల రక్షణకు సింగరేణి పటిష్ట చర్యలు చేపడుతుందన్నారు. గతంలో జరిగిన ప్రమాదాలు ఎలా జరిగాయో, వాటిని ఎలా అధిగమించాలో క్లుప్తంగా వివరించారు. ఇంటి నుండే రక్షణ పరికరాలు ధరించి విధులకు హాజరుకావాలని సూచించారు. కళాకారులు పాటలు, నాటిక ద్వారా రక్షణ ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ మేనేజర్(సేఫ్టీ) కేహెచ్ఎన్ గుప్తా, పీఓ ఎన్ సత్యనారాయణ, రక్షణ తనిఖీ బృందం సభ్యులు డి రమేష్, భాస్కర్‌రావు, ఏ రామ్మోహన్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మండల కేంద్రంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండలకేంద్రంలో ప్రధాన వీధుల గుండా పోలీస్‌స్టేషన్ వరకు, చెడ్వాయి గ్రామంలోని మార్కెట్ ఏరియాలో డీఎస్పీ కరుణాకర్ ఆధ్వర్యంలో గురువారం పారామిలిటరీ దళాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. నవంబర్ 30వ తేదీన జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నట్టు, ఎన్నికల నిర్వహణలో భాగంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు డీఎస్పీ కరుణాకర్ తెలిపారు. ఎవరైన చట్టవిరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతియుతంగా ఎన్నికలు జరిగేల ప్రజలందరు సహకరించాలని కోరారు. ఫ్లాగ్ మార్చ్‌లో కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు, ఎస్సైలు కొమురయ్య, సనత్‌కుమార్, రామన్‌కుమార్, పారామిలిటరీ దళాలు పాల్గొన్నారు.

ఎస్అండ్‌పీసీ చెక్‌పోస్టులకు మరమ్మత్తులు చేపట్టాలి

- ఎస్ఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ పత్యం రాజాబాబు

నవతెలంగాణ-రెబ్బెన

సెక్యూరిటీ గార్డ్స్ చెక్‌పోస్టు వద్ద మరమ్మత్తులు చేపట్టి ఆధునీకరించాలని గోలేటి సీహెచ్‌పీ డీవైపీఎం ఇన్‌ఛార్జి ఎస్ రాజుకు హెచ్ఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ పత్యం రాజాబాబు ఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. సెక్యూరిటీ గార్డ్స్ చెక్‌పోస్టుల వద్ద దుమ్ము, దూళీ ఎక్కువగా ఉన్నందున అనారోగ్యం బారిన పడుతున్నారని, చెక్‌పోస్టులో పనిచేస్తున్న సిబ్బందికి ఏసీ సౌకర్యం కల్పించాలన్నారు. చెక్‌పోస్టుకు ఉన్న కిటికీ అద్దాలను కూలింగ్ గ్లాస్ ఫిటింగ్ చేయించి లారీ డ్రైవర్ చేయిపట్టేంత మాత్రమే గ్లాస్ కటింగ్ చేయించాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌పీ అసిస్టెంట్ పిట్ సెక్రటరీ ఎం.ఉమామహేశ్వర్‌రావు, ఏరియా ఆర్గనైజర్ ఎస్‌కే యునూస్ పాల్గొన్నారు.

నేటి సన్నాహక సమావేశం విజయవంతం చేయాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

బీసీల ఐక్యత కోసం త్వరలో నిర్వహించబోయే ఆత్మీయ సమ్మేళనానికి అనుబంధంగా శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సాయంత్రం ఐదు గంటలకు జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘ భవనంలో సమావేశం నిర్వహించడం జరుగుతుందని నాయకులు హాజరుకావాలని పేర్కొన్నారు.

పోరు గ్రామాల్లో యాంటీలార్వా ఆపరేషన్

నవతెలంగాణ-కెరమెరి

పోరు గ్రామాల్లో గురువారం బ్రీడింగ్ చెక్కర్ మునీశ్వర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో యాంటీలార్వా ఆపరేషన్ నిర్వహించారు. పోరు గ్రామాలైన జోడేఘాట్, బాబేఝరి, పెద్ద పట్నాపూర్, చిన్న పట్నాపూర్, మహారాజ్ గూడ, శివగూడ, హట్టి తదితర గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ యాంటీ లార్వా ఆపరేషన్ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. నీరు నిల్వ కారణంగా దోమలు వృద్ధి చెంది వ్యాధులు ప్రబలుతాయని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఏ వసంత్, ఎంఎల్‌హెచ్‌పీ రాందాస్, దత్తు, గంగుబాయి పాల్గొన్నారు.

సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు చేపట్టాలి



నవతెలంగాణ-కెరమెరి

కుమురం భీం వర్ధంతికి హాజరయ్యే ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు చేపట్టాలని ఐటీడీఏ పీఓ చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు. గురువారం హట్టి బేస్ క్యాంపులో అధికారులతో సమావేశం నిర్వహించి ఏర్పాట్లపై సమీక్షించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆదివాసీ, గిరిజనులు తరలి రానున్న నేపథ్యంలో తాగునీరు, భోజన ఏర్పాట్లలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. వాహనాల పార్కింగ్, బందోబస్తును పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మహేందర్, శాఖల అధికారులు పాల్గొన్నారు.

సిబ్బందికి అన్ని విధాల అండగా ఉంటాం

- ఆసిఫాబాద్ ఎస్పీ సురేష్ కుమార్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో పనిచేస్తున్న పోలీస్ సిబ్బందికి అన్ని విదాల అండగా ఉంటామని జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ అన్నారు. జిల్లా పోలీస్ హెడ్ క్వాటర్స్‌లో ఆర్ఎస్సైగా పని చేసిన ఎం.సురేందర్‌రెడ్డి ఫిబ్రవరి 2023న గుండెపోటుతో మరణించగా ఆయన కుటుంబానికి భద్రతఫండ్ 7,98,000 రూపాయల చెక్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసుశాఖలో పనిచేస్తున్న సిబ్బందికి అన్ని విదాల అండగా ఉంటామన్నారు. సురేందర్‌రెడ్డి సేవలు ఎంతో గొప్పవని కొనియాడారు. ఆయన హఠాన్మరణం తీరని లోటు అన్నారు. ఆయన కుటుంబానికి ప్రభుత్వం నుంచి రావలసిన అన్ని రకాల బెనిఫిట్స్ వచ్చే విధంగా చూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ అచ్చేశ్వరరావు, డీపీఓ ఏఓ శ్రీనివాసరెడ్డి, సూపరింటెండెంట్ శ్రీనివాస్, పోలీస్ సంఘం ప్రెసిడెంట్ ఎం.విజయ్, శంకర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ స్వామి పాల్గొన్నారు.



సింగరేణి కార్మికులకు శుద్ధమైన జలం అందించాలి

నవతెలంగాణ-రెబ్బెన

సింగరేణి కార్మికులకు, కార్మిక కుటుంబాలకు అత్యంత ప్రాణదారమైన తాగునీరు అందించడంలో నాణ్యత ప్రమాణాలు లోపించాయని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగె ఉపేందర్ అన్నారు. గురువారం ఫిల్టర్‌బెడ్ ద్వారా సరఫరా అవుతున్న తాగునీటిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కార్మికులతో పాటు వారి కుటుంబాలు తాగునీటితో అనేక వ్యాధులు వ్యాపిస్తున్నాయన్నారు. బెల్లంపల్లి జీఎం కార్యాలయానికి కూతవేటు దూరంలో ఫిల్టర్‌బెడ్ ఉన్నప్పటికీ పర్యవేక్షణ కరువైందని, తాగునీటికి సంబంధించిన ల్యాబ్ టెక్నీషియన్‌తో పాటు అన్ని ప్రమాణికలు సక్రమంగా ఉన్నప్పుడే నీటిని సరఫరా చేసి కార్మికులకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఇకనైన సంబంధిత అధికారులు పూర్తిగా పరిశీలించి శుద్ధ నీరు అందించాలని కోరారు.

రేపు చంద్రగ్రహణం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

28న శనివారం అర్ధరాత్రి పాక్షిక చంద్రగ్రహణం ఏర్పడుతుందని దూప దీప నైవేద్యం (డీడీఎన్) జిల్లా అధ్యక్ష కార్యదర్శి ఓజ్జల శిరీష్ శర్మ, వారణాసి శ్రీనివాస్ శర్మ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సాయంత్రం 4 నుండి గ్రహణం ప్రారంభమై అర్ధరాత్రి 1:8 నిమిషాల నుండి మోక్షకాలం రాత్రి 2:37 నిమిషాల వరకు గ్రహణం ప్రారంభముంటుందన్నారు. సాయంత్రం 4 గంటల నుండి దేవాలయాలు మూసి, ఆదివారం ఉదయం ఆలయ సంప్రోక్షణ అనంతరం తిరిగి దర్శనాలు ప్రారంభం అవుతాయన్నారు. ఇది భారత దేశంలో కనిపిస్తుందని, కావున ఈ నియమాలు పాటించాలని సూచించారు.

పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

నవతెలంగాణ-రెబ్బెన

గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగె ఉపేందర్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించాలని అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన కూడా రేపు మాపు అంటూ కాలయాపన చేస్తున్నారన్నారు. అలాగే సమ్మె కాలపు ఒప్పందాన్ని అమలుచేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, పంచాయతీ కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. వేతనాలు చెల్లించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు రత్నం దేవాజీ, వెంకటేశ్, సునీల్, లాల్‌సింగ్, ప్రవీన్, కిషన్ పాల్గొన్నారు.

బ్యాంకు లావాదేవీలపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-జన్నారం

బ్యాంకు డిజిటల్ లావాదేవీలపై గురువారం సాయంత్రం మండలంలోని తపాలాపూర్ గ్రామంలో అవగాహన కల్పించారు. డక్కెన్ గ్రామీణ బ్యాంకు మేనేజర్ రాజశేఖర్ గ్రామంలోని మహిళలకు రైతులకు పొదుపు సంఘాలకు డిజిటల్ ఆన్‌లైన్ సేవలు, రుణాల చెల్లింపులు, ఇన్సూరెన్స్ ఇతర ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలపై అవగాహన కల్పించారు. నగదు కంటే డిజిటల్ ఆన్‌లైన్‌లోనే లావాదేవీలు జరుపుకుంటే ప్రతి చిన్న పనికి బ్యాంకులకు రావలసిన అవసరం లేదన్నారు. బ్యాంకులో ఖాతా ఉన్న ప్రతి ఒక్కరు తప్పనిసరిగా విధిగా ఇన్సూరెన్స్ చేయించుకోవాలన్నారు. కళాకారులచే ప్రదర్శన ఇచ్చి గ్రామస్తులకు డిజిటల్ లావాదేవీలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ నయనాల తిరుపతి పాల్గొన్నారు.

ఎన్నికల నియమాలు పాటించాలి

- జైపూర్ తహసీల్దార్ రమేష్



నవతెలంగాణ-జైపూర్

రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ విదించిన నియమాలను తప్పక పాటించాలని స్థానిక తహసీల్దార్ రమేష్ సూచించారు. గురువారం జిల్లా సరిహద్దు రుమ్మీపూర్ శివారు పార్వతి బ్యారేజ్ రోడ్డులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద అధికారులతో కలిసి తనిఖీలు నిర్వహించారు. పార్వతి బ్యారేజ్ రోడ్డు మీదుగా పెద్దపల్లి జిల్లాలో ప్రవేశించే వాహణాలను తనిఖీ చేశారు. వ్యక్తిగతంగా రూ.40 వేలకు మించిన నగదును ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న క్రమంలో వాటిని సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 3 వరకు ఇక్కడ ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద 24 గంటలు అధికారులు వాహణాలు తనిఖీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎన్నికల సంధర్భంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద చేపట్టనున్న తనిఖీలకు వాహణదారులు, ప్రజలు సహకరించాలని ఈ సంధర్భంగా కోరారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని మద్దిమాడ గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ గ్రామ కమిటీని ఆ పార్టీ మండల అధ్యక్షుడు వేముల కృష్ణ ఆధ్వర్యంలో గురువారం నియమించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పరిధిలోని చింతగూడ, మద్దిమాడ గ్రామాల నాయకులు, యువత పాల్గొన్నారు. ఈ కమిటీలో గౌరవ అధ్యక్షులుగా బైర్నేని గోపాల్, గ్రామ కమిటీ అధ్యక్షుడిగా సోమని కిష్టయ్యను ఎన్నుకున్నారు. వీరికి మండల అధ్యక్షుడు వేముల కష్ణ శుభాకాంక్షలు తెలిపి శాలువా కప్పి సన్మానించారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు సిద్ధం తిరుపతి, ఎంపీటీసీ పార్వతి మల్లేష్, సీనియర్ నాయకులు మెరుగు శంకర్, ఓరియంట్ సిమెంట్ కాంట్రాక్టు కార్మికుల అధ్యక్షుడు అన్నం కుమార్, ఆదివాసీ నాయకులు కనకరాజు, మైనారిటీ సెల్ షాకీర్, రషిద్, ఖదీర్, ఖలిల్ పాల్గొన్నారు.

బాలికల మరణానికి కారణమైన కారు పట్టివేత

- పోలీసుల అదుపులో డ్రైవర్

నవతెలంగాణ-జన్నారం

మండల కేంద్రంలోని ఊర చెరువు దగ్గర జరిగిన ప్రమాదానికి కారణమైన కారును పోలీసులు గుర్తించారు. గురువారం డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. సోమవారం తరాల సాహిత్య, పుప్పర్ల రాహిత్యలను కారుతో ఢీ కొట్టిన కారును సీసీ కెమెరాల ఆధారంగా కారు (టీఎస్ 19డీ6058)ను గుర్తించి పట్టుకున్నట్టు ఎస్సై సతీష్ తెలిపారు. కారుతోపాటు డ్రైవర్ బుద్దే దిలిప్ అదుపులోకి తీసుకున్నామని పేర్కొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ బాదావత్ సంతోష్



నవతెలంగాణ-జైపూర్

శాసనసభ ఎన్నికల నిర్వహణకు సంబంధించి విధులు కేటాయించిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు. గురువారం ఇందారం వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌ను సందర్శించారు. వాహనాల తనిఖీని పరిశీలించి పోలీసులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 10 లైన్స్‌కార్డ్, 10 సర్వేలెన్స్ 4 వీడియో సర్వేనెంబర్, 3 వీడియో పరిశీలన బృందాలను నియమించినట్లు తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన ప్రతి అంశాన్ని వీడియో చిత్రీకరణ, రికార్డింగ్‌ల ద్వారా తనిఖీలు చేస్తున్నామన్నారు. చెక్‌పోస్ట్‌ల వద్ద ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నగదు, బంగారం ఇతర వస్తువులను తీసుకెళ్తే సీజ్ చేసి సంబంధిత అధికారులకు అప్పగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ సుధీర్ రామ్‌నాథ్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ రాములు సిబ్బంది ఉన్నారు.

ఓసీలో 54వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు



నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ఆవరణలో 54వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు 2022 సందర్భంగా శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వి.పురుషోత్తం రెడ్డి ప్రాజెక్ట్ ఇంజనీర్ చంద్రశేఖర్, యాక్టింగ్ మేనేజర్ శ్రీనివాస్‌తో కలిసి రక్షణ పతాకం ఆవిష్కరణ చేసి ఉద్యోగులందరిచే రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రక్షణ పక్షోత్సవాలు అక్టోబర్ 26వ తేదీ నుంచి నవంబర్ 7వ తేదీ వరకు జరుగుతాయని పేర్కొన్నారు. రక్షణ పక్షోత్సవాల్లో భాగంగానే అక్టోబర్ 31 తేదీన సిహెచ్ పి, నవంబర్ రెండవ తేదీన తనిఖీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వాములు కావాలని, ఇంటి నుంచి రక్షణ పాటించాలని, పీపీఈ తప్పక ధరించాలని, రక్షణ సూత్రాలు, ఎస్ఓపీని స్మరించుకుంటూ రక్షణలో ఓసి మొదటి బహుమతి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమములో సేఫ్టీ ఆఫీసర్ జి.సంపత్, సీహెచ్పీ ఇంజనీర్ కె.సారంగపాణి, ఎన్విరాన్ మెంట్ ఇన్‌ఛార్జి జలాలుద్దీన్, వెల్ఫేర్ ఆఫీసర్ బి.శంకర్ పాల్గొన్నారు.

విద్యార్థిని ఇబ్బంది పెడుతున్నారని ఎంఈఓకు ఫిర్యాదు



నవతెలంగాణ-దండేపల్లి

మండలంలోని కన్నెపల్లిలో గల మదర్ తెరెసా పాఠశాలలో విద్యార్థిని పాఠశాల సిబ్బంది ఇబ్బందులకు గురిచేస్తూ చిత్రహింసలు పెడుతున్నారని విద్యార్థి తల్లి శ్యామల గురువారం ఎంఈఓ రవీందర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రవీందర్ పాఠశాలను సందర్శించారు. ఇతర కారణాలు చెబుతూ తమ కుమారునికి టీసీ ఇచ్చి పంపిస్తామని ఉదయం తరగతి గది బయట సుమారు రెండు గంటలసేపు నిలబెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షలకు ఇంకా నాలుగు నెలల సమయం ఉన్నందున ఇప్పుడు టీసీ ఇస్తే తమ కుమారుని భవిష్యత్తు ఏమవుతుందని పాఠశాల ముందు రోధించారు. విద్యార్థి తీరు అభ్యంతరకరంగా ఉందని తోటి విద్యార్థులపై దాడులకు పాల్పడుతున్నాడని పాఠశాల సిబ్బంది తెలిపారు. విషయమై మండల విద్యాధికారి రవీందర్‌ను వివరణ కోరగా విద్యార్థి తల్లి ఫిర్యాదు మేరకు పాఠశాలకు వచ్చి విచారణ చేసినట్లు తెలిపారు. తదుపరి నివేదికను ఉన్నత అధికారులకు నివేదిస్తామని అన్నారు.

ఉచిత శిక్షణ తరగతులను ప్రారంభం



నవతెలంగాణ-నస్పూర్

సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత టైలరింగ్, బ్యూటీషన్, మగ్గం వర్క్, జ్యూట్ బ్యాగ్ తయారీ, ఫ్యాషన్ డిజైనింగ్ ఉచిత శిక్షణ తరగతులను శ్రీరాంపూర్‌లోని సిఈఆర్ క్లబ్‌లో గురువారం శ్రీరాంపూర్ ఏరియా జీఎం బి సంజీవరెడ్డి, సేవా సమితి అధ్యక్షురాలు రాధాకుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ తరగతులను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయమని, ఈ శిక్షణ తరగతులను ప్రతి ఒక్క మహిళా ఉపయోగించుకోవాలని సూచించారు.అలాగే తయారుచేసిన మగ్గం వర్క్, జ్యూట్ బ్యాగు వంటివి హైదరాబాదులో గల నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ప్రదర్శించడానికి సింగరేణి సేవా సమితి అవకాశం కల్పిస్తుందని, అలాగే వసతి, భోజన సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ పి అరవింద రావు, సీనియర్ పిఓ పి కాంతారావు, సేవ కార్యదర్శి కొట్టే జ్యోతి పాల్గొన్నారు.

పోలీసుల తనిఖీల్లో నగదు పట్టివేత



నవతెలంగాణ-తాండూర్

బెల్లంపల్లి వన్ టౌన్ పరిధిలోని కాంట ఏరియా సమీపంలో వాహనాల తనిఖీ చేపట్టగా ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకువెల్తున్న రూ.రూ.3,05,000 నగదును వన్ టౌన్ ఎస్సై బన్సీలాల్ పట్టుకున్నట్టు తెలిపారు. హైదరాబాదుకు చెందిన ఆశిష్ కుమార్ వద్ద నుంచి నగదును స్వాధీనం చేసుకున్నానని తెలిపారు. నుసీజ్ చేసి నగదును ఎఫ్ఎస్‌టీ టీమ్‌కు అప్పజెప్పినట్లు తెలిపారు ఎవరైనా వ్యక్తులు సరైన ఆధారాలు లేకుండా ఎక్కువ మొత్తంలో నగదు కలిగివున్న లేదా రవాణా చేసిన అట్టి నగదు పట్టుకొని సీజ్ చేయడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.

దళితబంధు, రైతుబంధు నిలిపివేయాలనడం సరికాదు

నవతెలంగాణ-జైపూర్

తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న దళితబంధు, రైతు బంధు పథకాలను నిలిపివేసేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తుందని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. ఈ విషయమై కేంద్ర ఎన్నికల కమీషన్‌కు లేఖ రాసిన కాంగ్రెస్ తీరును నిరసిస్తూ గురువారం మండల కేంద్రంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మలను దహనం చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బలమూరి అరవిందరావు ఆధ్వర్యంలో స్థానిక 63వ జాతీయ రహదారిపై నిరసన తెలిపారు

మూడోసారి గెలిపిస్తే రుణం తీర్చుకుంటా

- బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

నవతెలంగాణ-తాండూర్

ప్రజలు ఆశీర్వదించి మూడోసారి గెలిపిస్తే రాజకీయంగా ఎదిగి పుట్టిన గడ్డ రుణం తీర్చుకుంటానని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. గురువారం నెన్నెల మండలంలోని గొల్లపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు మూడోసారి ఆశీర్వదిస్తే నెన్నెల మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. అంతకు ముందు గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇందూరి శశికళ రమేష్, మండల కోఆప్షన్ సభ్యుడు ఇబ్రహీం, ఉప సర్పంచ్ జాడి నారాయణ పాల్గొన్నారు.

అధికారం అండతో పోడు భూముల ఆక్రమణ

- ఎమ్మెల్యే కోనప్పపై మండిపడ్డ ప్రవీణ్‌కుమార్

నవతెలంగాణ-కాగజ్‌నగర్

అధికారాన్ని అడ్డు పెట్టుకొని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప బినామీ పేర్లతో పోడు భూములను ఆక్రమించుకున్నారని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. గురువారం కాగజ్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్‌లకు చెందిన పలువురు బీఎస్పీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ పోడు భూములకు పట్టాలివ్వాలని గట్టిగా అడిగిన ఆదివాసీ, గిరిజన రైతులపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిన ఘనత కోనేరు కోనప్పకే దక్కిందన్నారు. తాను పుట్టింది ఆలంపూర్‌లో అయినా, మరణించేది మాత్రం సిర్పూరు గడ్డపైనే అని స్పష్టం చేశారు. లోకల్, నాన్‌లోకల్ అని ప్రచారం చేసే నాయకులకు ఎవరు లోకల్, ఎవరు గ్లోబల్ అనేది నవంబర్ 30 తర్వాత ప్రజలే నిర్ణయిస్తారన్నారు. స్థానిక ప్రజల సమస్యలపై ఏనాడూ అసెంబ్లీలో మాట్లాడని ఎమ్మెల్యేకు ఈ ఎన్నికలలో ఓట్లడిగే అర్హత లేదన్నారు. ఎన్నికలలో పంచేందుకు గుంటూరు నుండి రూ. 10 కోట్లను ఎమ్మెల్యే అక్రమంగా తీసుకువస్తుంటే తాము పోలీసులకు ఫిర్యాదు చేసినా ఆ డబ్బును పట్టుకోలేదని ఆరోపించారు.



మాట్లాడుతున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

అనంతరం మండలంలోని రాస్పెల్లి, బారెగూడెం, అంకుశాపూర్ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ కార్యదర్శి అర్షద్ హుస్సేన్, రాష్ట్ర కార్యదర్శి సిడాం గణపతి, నాయకులు పిల్లల తిరుపతి, నవీన్, మోర్లె గణేష్, షబ్బీర్ హుస్సేన్, రాంప్రసాద్, డోకె రాజన్న పాల్గొన్నారు.

అనుమతి లేని వస్తువులు తరలిస్తే చర్యలు



నవతెలంగాణ-బోథ్

ఎన్నికల నేపథ్యంలో అనుమతి లేని వస్తువులను తరలిస్తే చర్యలు తప్పవని ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటి ట్రాన్స్‌పోర్టు కమిషనర్ డాక్టర్ పుప్పాల శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని ఘన్‌పూర్ అంతర్రాష్ట్ర చెక్ పోస్టును ఆయన సందర్శించారు. ఎన్నికల సమీపిస్తున్న సమయంలో చెక్‌పోస్ట్ వద్ద అనుమతి లేని వస్తువులు తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. నిరంతం తనిఖీలు నిర్వహిస్తు నిఘాను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంవీఐలు చంద్రశేఖర్, రవీందర్, ఎన్స్‌ఫోర్స్‌మెంట్ డీటీ శ్యాంసుందర్, హెడ్ కానిస్టేబుల్ విఠల్ పాల్గొన్నారు.

కమీషన్ల కక్కుర్తి వల్లే నాణ్యత లోపంతో కాళేశ్వరం

- సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ



నవతెలంగాణ-తాండూర్

బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో కమిషన్ల కక్కుర్తి వల్లే కాలేశ్వరం ప్రాజెక్ట్ పనుల్లో నాణ్యత లోపించిందని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ ఆరోపించారు. గురువారం మంచిర్యాల జిల్లా పార్టీ నాయకులతో కలిసి కాలేశ్వరం ప్రాజెక్ట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ నాయకులు కమిషన్ల కక్కుర్తి కోసం కాంట్రాక్టర్ల కొమ్ముకాస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రాజెక్టు నిర్మాణాల్లో కాంట్రాక్టులు నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం వల్ల పగుళ్లు తేలి పిల్లర్లు కుంగిపోతున్నాయన్నారు. ప్రజల సంపదను బీఆర్ఎస్ కమిషన్లకు ఆశపడి కాంట్రాక్టర్లకు దోచిపెడుతున్నారని ఆరోపించారు. కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో డిజైనింగ్ లోపం నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం వల్ల నిర్మించిన ఆదిలోనే శిధిలామవుతుందని తెలిపారు. తమ తప్పిదాన్ని కప్పిపుచ్చుకునేందుకు అధికారులు నాయకులు ప్రయత్నిస్తున్నాయన్నారు. కాలేశ్వరం నిర్మాణపు పనుల విషయమై ఉన్నతాధికారులతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న బీఆర్ఎస్ నాయకులకు ప్రజల బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, మంచిర్యాల జిల్లా కార్యదర్శి కలవేన శంకర్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు పస్య పద్మ, బెల్లంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి రేగుంట చంద్రశేఖర్, నరసింహ, జిల్లా కార్యదర్శులు, రాష్ట్ర సమితి సభ్యులు పాల్గొన్నారు.

'ఆదివాసులకు అవకాశాలేవి'



నవతెలంగాణ-ఉట్నూర్

రాష్ట్రంలో రాజకీయ పార్టీలు అవకాశాలు ఇవ్వకుండా ఆదివాసులకు తీరని అన్యాయం చేస్తున్నాయని ఆదివాసీ నాయక్ పోడ్ సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జనగా భీముడు, జిల్లా గౌరవ అధ్యక్షులు బొంత ఆశారెడ్డి అన్నారు. గురువారం ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలోని ఖానాపూర్ నియోజవర్గంలో ఆదివాసీ గిరిజనుల ఓట్లు అధికంగా ఉన్నప్పటికీ అధికార పార్టీతో పాటు ఇతర రాజకీయ పార్టీలు లంబాడ గిరిజనులనే అభ్యర్థులుగా ప్రటించాయని ఆరోపించారు. 2018 ఎన్నికల్లో తమ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థి సట్ల అశోక్‌ను బీజేపీ టికెట్ ఇచ్చి పోటీలో దించడంతో ఖానాపూర్ నియోజవర్గంతో పాటు జిల్లాలో పార్టీ బలపడిందని, ఆ ఎన్నికల్లో 24 వేల ఓట్లు వచ్చాయని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ సైతం ఆదివాసీ గిరిజనులకు ద్రోహం చేశారన్నారు. పార్టీ టికెట్ ఆదివాసులకు ఇవ్వకుండా కేవలం ఒకే తెగకు కేటాయిస్తూ వస్తున్నారన్నారు. కాంగ్రెస్ అయిన ఆదివాసీ అభ్యర్థికి టికెట్ ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు అమృత్, నాయకులు సాయి ప్రసాద్, శంకర్, వెంకటేష్ ఉన్నారు.

పాఠశాలలో ప్రారంభమైన అల్పాహారం



నవతెలంగాణ-నార్నూర్

విద్యార్థులకు పౌష్టికాహారం అందించలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అల్పాహారం మండలంలో గురువారం నుంచి ప్రారంభమైంది. దసరా సెలవుల కారణంగా పథకం కొనసాగలేదు. దీంతో గురువారం మండలంలోని ఆయా పాఠశాలల్లో అల్పాహర కార్యక్రమాన్ని సీఆర్పీలు, హెచ్ఎంలు ప్రారంభించారు. మొదటి దఫాలో మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలోని ఎంపీపీఎస్, గాదిగూడ మండలంలోని సాంగ్వీ ఎంపీపీఎస్ పాఠశాలలో అల్పాహారాన్ని అందించినట్లు ఎంఈఓ రాపెల్లి ఆశన్న తెలిపారు. రెండో విడతలో మరిన్నీ పాఠశాలలో అల్పాహార కార్యక్రమాన్ని చేపడుతామన్నారు.

ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- మంచిర్యాల అదనపు కలెక్టర్ రాహుల్

నవతెలంగాణ-తాండూర్

ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు పగడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు మంచిర్యాల అదనపు కలెక్టర్ రాహుల్ తెలిపారు. గురువారం బెల్లంపల్లి పట్టణంలో పోలీస్ సీఆర్పీఎఫ్ బెటాలియన్ నిర్వహించిన పోలీస్ కవాతులో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఓటర్ల స్వేచ్ఛకు భద్రత కల్పించేందుకు పోలీసు యంత్రాంగం కృతనిచ్ఛేయంతో పనిచేస్తుందని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రధానమైనదని ప్రతి వ్యక్తి తన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కోరారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీస్ యంత్రాంగం ప్రణాళిక బద్ధమైన ముందుకు సాగుతుందని మంచిర్యాల డీసీపీ సుధీర్ కేకన్ తెలిపారు. బెల్లంపల్లి పట్టణంలో నిర్వహించిన ఫ్లాగ్ మార్చ్ అనంతరం ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీల సమావేశంలో మాట్లాడారు. శాంతి భద్రతల నడుమ ఎన్నికలు జరిగేందుకు పోలీస్ యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. రాజకీయ పార్టీలు సభలు సమావేశాలు నిర్వహించుకునే ముందు



ముందస్తు సమాచారం మేరకు భద్రత కల్పించడం జరుగుతుందన్నారు.రాజకీయ పార్టీలు ర్యాలీలు మీటింగులు ప్రచార సభలు నిర్మించుకునే ముందు వివరాలను సువిధ యాప్‌లో పొందుపరచాలని కోరారు. ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు బెల్లంపల్లి ఏసీపీ సదయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూర్ సీఐ శ్రీనివాస్ రావు, మాదారం ఎస్సై అశోక్, తాండూర్ ఎస్సై రాజశేఖర్, వన్ టౌన్ ఎస్సై బన్సీలాల్, టూ టౌన్ రమేష్ పాల్గొన్నారు.

c m y k